“అక్టోబరు సోషలిస్టు మహా విప్లవంలో
స్టాలిన్ గ్రాడ్ సవనంలో, బెర్లిన్ పతనంలో
యూరపు తూర్పు దిక్కున సామ్యవాద సూర్యుని
ఉదయంలో
వీరోచిత జనచైనా విప్లవ సంగ్రామంలో
కొరియా ఇండో చైనా లావోస్ కాంబోడియా
వియత్నాం కాంగో అంగోలా విభిన్న జాతీయ
విముక్తి పోరాటాల్లో
భూమి కొరకు భుక్తి కొరకు బానిసోళ్ళ ముక్తికొరకు
నీ రగిలించిన ఎర్రని గుండెల వీరోచిత తెలంగాణా
సమరంలో
యూరోపియన్ కార్మికునిలో, ఏషియన్ కర్షకునిలో
అమెరికన్ రాబ్సన్‌లో, ఆఫ్రికన్ లుముంబాలో
మయకోవస్కీ కవితలో, మహాప్రస్థానంలో,
ఫ్యూజిక్ రుధిరాక్షరాల్లో
పవిత్ర రక్తాక్షరాలతో నువు రచిస్తున్న ప్రపంచ
స్వాతంత్ర చరిత్రలో
అడుగడుగున అణువణువున నీ విశ్వరూప
సాక్షాత్కారం చేసానమ్మా చేశాను”

- సి.వి. (అరుణా! ఓ అరుణపతాకమా...
నుండి)